## అంకితం



శ్రీ సాయి చరణారవిందములకు

# ఊహాల వసంతం

కేతవరపు రాజ్యశ్రీ

ప్రచురణ - 2010

ఊహల వసంతం - కె. రాజ్యశ్రీ

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 2010

కాపీలు : 500



హక్కులు రచయిత్రివి



వెల : రూ. 45/-

గ్రంథాలయ ప్రతి - రూ. 60/-

డి.టి.పి. : కె. బాలకృష్ణ, హైదరాబాదు.

ప్రతులకు :

**శ్రీమతి రాజ్యశ్రీ**

క్వార్టర్ నెం. బి 19/ఎఫ్ 4, ఉద్యోగనగర్ కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాదు - 500 082.

&

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్


# ఊహల్లో వికసించిన వసంతాలు


1. అమృతత్వం 1
2. అశ్రునివాళి 4
3. రమణ భగవాన్ 7
4. నా దైవం - సాయి 9
5. దేవతలకు లభించని స్వర్గం 11
6. నా మనసేలనో 13
7 దుప్పటితో స్నేహం 15
8. మళ్లీ చిగురిద్దామని 17
9. మా కార్యాలయం 18
10. పెళ్లి చూపులు 20
11. ఊహల వసంతం 21
12. పోలిక 23
13. చిరుగాలి 24
14. రంభ 25
15. ప్రాచీన హోదా 26
16. విత్తు ఘోష 28
17. యువత 30
18. పుస్తక సారం 32
19. లక్ష 33
20. సాక్షీభూతుడు 34
21. మేఘమాల 36
22. సహస్రావధాని 37
23. కర్మఫల త్యాగి 39
24. బాల కార్మికులం మేము 41
25. ఏలవిరుద్ధమగనడచు 43
26. మన జనమే మన బలం 44
27. సంక్రాంతి హేల 46
28. ఎన్నికల హడావిడి 48
29. పున్నామ నరక విముక్తుడు 50
30. దృశ్యమాలిక 52
31. చిటపటలు 53
32. P.M. 54
33. ఎక్కడుంది న్యాయం 55
34. కరాళ నృత్యం 57
35. మేధావి 59
36. రూపాయి 60
37. అతుకుడు దరహాసం 62
38. రోలూ రోకలి 63
39. పాడవే కోయిల 64
40. చెట్టుపిట్ట 66
41. కొత్త 67
42. అమ్మ 68
43. హైటెక్ ఇళ్లు 69
44. వికృతిశపథం 70
45. మన రాష్ట్రం 72
46. గువ్వలచెన్నా 73
47. చిన్ని ప్రపంచం 74
48. నేస్తం 75
49. నా బాల్యం 77

స్వర్గం కంటె ఈ మానవ జీవితమే మిన్న అనే భావన రాజ్యశ్రీగారికి రావడం ప్రసంసించదగింది "మానవ జీవన విధానం / దేవుడిచ్చిన వరం, దేవతలకు లభించని స్వర్గం" అనటం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదే. మానవజన్మ ఉత్తమం అనే వేదోక్తికి ఇది నిదర్శనం. రాజకీయ స్పృహగల రాజ్యశ్రీగారు "సినీ హిరోలకు రాజకీయ నేతలకూ దగ్గర పోలిక" అనటంసముచితమే. ఇద్దరూనటులేనని అంతరార్థం.

ఎంత సేపూ సీరియస్ కవిత్వమే రాయకూడదు మధ్యమధ్యలో హాస్యమూ వెదజల్లాలి. హాస్యం వెనుక సీరియస్‌నెస్ వుంటుంది, కానీ ఆహ్లాదపరుస్తూ గుణపాఠం చెప్తుంది. దీనికి రాజ్యశ్రీ గారి ఈ కవిత చూడండి..

**"రంభ లాంటి**
**భార్య కోసం**
**వెతుకులాటలో**
**యవ్వనం కరిగి నీరయింది**
**దిగులుతో బట్టతల వచ్చేసింది**
**ఇంకో బట్ట తలను పెళ్ళి చేసుకుని**
**జీవితంతో పడ్డాడు రాజీ."**

అమ్మ మీద తెలుగు భాష మీద రాసిన కవితలు పదే పదే చదివింప జేస్తాయి. సచివాలయం అంటే చాలామందికి కోపం, చిరాకు, ఏ ఫైలూనడవదనీ, నడిచినా 'నత్తనడక' అనీ అనుకుంటాం. కానీ "శీతకష్టాలు శీతవి" అన్నట్టు సచివాయ సిబ్బందికీ కష్టాలున్నాయి. వీటిని మనకు తెలియజేస్తూ ఓ కవిత రాశారు రాజ్యశ్రీగారు. ఇలా సరదాగా కొన్ని, చమత్కారంగా మరికొన్ని, ఆవేదనతో ఇంకొన్ని రాశారు. కాసేపు మంచిని గురించి ఆలోచింపచేసి 'ఖుషీ' కలిగించటమే ఈ కవితల ఉద్దేశ్యం.

**డా॥ ద్వానా శాస్త్రి**
1-1-428, గాంధీనగర్
హైదరాబాదు.

# సాయి శరణం

సాయీ శరణం- బాబా శరణం
అంటూ ఆర్తితో శరణు వేడగనే
ప్రేమదృక్కులను మాపై ప్రసరించేవు
సత్వరమే స్వాంతన చేకూర్చేవు
హే సచ్చిదానందా

మీ దివ్య వీక్షణ మాత్రంచే
అసంకల్పిత ఆత్మసోధన కావించేము
మాతప్పొప్పుల పట్టిక మీకు నివేదించేము
నిశ్చింత మనస్కులై మరలి వెళ్ళేము
హే సద్గురు

మాగ్రహాలన్నీ ప్రతికూలంగా ఉన్నా
సర్వస్య శరణాగతి అనగానే
వాటిని అనుగ్రహాలుగా మార్చేవు
నీ కరుణ మాపై కురిపించేవు
హే సాయినాథ

కోరికలతో నీ దరి చేరేము
కామితములిచ్చి దీవించేవు
ఇంద్రియశక్తిని సడలించి
అతీంద్రియ శక్తిపై గురికలిగించేవు
హే భగవాన్


పురాకృత కర్మలనుండి విముక్తులను చేసేవు
భావి ప్రమాదాల హెచ్చరిక కావించేవు
భవసాగరమీదే శక్తిని ప్రసాదించేవు
ప్రాప్తా ప్రాప్తముల నెంచి బ్రహ్మజ్ఞానం భోధించేవు
హే సాయి మహారాజా!



బురదలాంటి సమాజంలో
వికసించిన అనాఘ్రాణీత
సరోజ ఆమె
తామరాకుమీద నీటి బొట్టులా
నొప్పింపక తానొవ్వక చందాన
సాగించు జీవనం
మనసు మెత్తన
మాట కమ్మన
నిరాడంబరతే అలంకారంగా
సేవలందుకొనుటకన్న
సేవించుటలో
పరమార్థం వెతుక్కున్న పడతి
తనరేకలు ముడుచుకుంటున్న
తరుణంలో
అగమ్యగోచరంగావున్న
భవిత గురించి
వేదన చెందింది
నీ అండ నేనున్నానంటూ
సృష్టికర్త
'బ్రహ్మకుమారి'గా
అక్కున చేర్చుకున్నాడు
'శివబాబా' నభిషేకించే
'గంగ' గ మారింది
విష్ణువు నర్చించే
తులసి దళమయింది
త్రిమూర్తులకు మాత
శ్రీమాత పాదాలచెంత
నిశ్చల ధ్యాన శక్తితో
జీవన సాఫల్యం పొందాలని
ఆశిస్తూ...
ఈ కవితా సరస్వతి
ప్రచురణకు
ప్రోత్సహించినందులకు
ధన్యవాదములతో...

-రాజ్యశ్రీ

# మంచికోసం తపన



ఒకనాడు తెలుగు పండితులే కవిత్వంరాసేవారు. గిడుగు రామమూర్తి పంతులు ప్రారంభించిన "వ్యావహారిక భాషోద్యమం" వల్ల అందరూ రచనలు చేయటం ప్రారంభించారు. అన్ని వర్గాలవారూ, అన్ని వృత్తులవారూ, అన్ని ప్రాంతాలవారు కవిత్వం రాయటం మొదలైంది. అందుకే వృత్తి వేరైనా ప్రవృత్తి కవిత్వం, సాహిత్యం అయింది. అలా సచివాలయంలో 'ఫైళ్ళ' మధ్య తలమున్కలవుతూ కూడా కవిత్వం ఒక ప్రవృత్తిగా చేసుకున్నారు శ్రీమతి కేతవరపు రాజ్యశ్రీ, సచివాలయంలో ఉన్నత పదవిలో ఉంటూ తెలుగు భాషా సాహిత్యాలకు, సంస్కృతికి తన వంతు కృషి చేయ్యడం అభినందనీయం. నానీల కవయిత్రిగా నాకు పరిచయమైన రాజ్యశ్రీగారు గుండు హనుమంతరావునూ, నన్ను పిలిపించి సచివాలయంలో హాస్యపుపంట పండించారు. అప్పటినుంచి సాహితీ బంధం కొనసాగుతూవస్తోంది.

ఇప్పుడు "ఊహల వసంతం" అనే కవితా సంపుటితో మన ముందుకు వస్తున్నారు రాజ్యశ్రీగారు. ఇందులో 51 కవితలున్నాయి. ఆధ్యాత్మికమైనవి, సామాజిక పరమైనవి, ఆర్థిక సంబంధమైనవి, మానవ మనస్తత్వపరమైనవి ఎక్కువ. మామూలు కవితలు అనిపించేవి ఉన్నాయి.

**"మొఖమల్ బట్టకు సాటిరాని**
**మెత్తని తన కొంగుతో**
**సుతిమెత్తగ మూతి తుడిచి**
**నిద్ర పుచ్చు అమ్మ"**

**"ప్రేమతో ఆమె తినిపించిన**
**ఒక్కొక్క ముద్ద**
**జీవితంలో నే నెక్కిన మెట్లకు**
**పునాది రాళ్ళు"**

అంటూ అమ్మపై మంచి కవితలు రాసినందుకు రాజ్యశ్రీగారంటే నాకిష్టం. అమ్మపై ఎంత రాసినా - రాయవల్సింది మిగిలేవుంటుంది.

కడుపులో నులిపురుగు చస్తుందని
నచ్చ చెబుతూ
కాకర చేదుని
తీయని మాటలతో తినిపించేది
రక్త వృద్ధి కలిగిస్తుందని
కబుర్లు చెబుతూ
ఆకు కూర పులుసు
రంజురంజుగా నోటికి జారించేది

రోగ నిరోధక శక్తి
పెంచుతుందంటూ
నిమ్మ బద్ద నలిచి
గోముగా పెట్టేది
ఎముక పుష్టి కలిగిస్తుందని
ఎరుక చెబుతూ
కమ్మని పెరుగన్నం
కమనీయంగా తినిపించేది

అన్ని రకాల పోషకాలున్నాయంటూ
అరటిపండు
అందులో మేళవించేది
కడుపు నిండిందని మారాం చేస్తే
ఆఖరి ముద్దలో
అమృతముందంటూ
కంచం అంచుకు గీకిన
మెత్తని మీగడ గుజ్జు
నోటికందించేది



# నామాట

నా మొదటి కవితా ప్రయత్నం "చిరు సవ్వడులు" ఇందులో నానీలతోబాటు కొన్ని కవితలను కూడా చేర్చడం జరిగింది. ఒక కవితా సంకలనం అచ్చులో చూచుకోవాలన్న ఆరాటంతో కవితలు, నానీలు కూడా **"చిరు సవ్వడులు"** పుస్తకంలో పొందు పరచిన చిరు ప్రయత్నమది. అయితే ఒకసారి రాయటం మొదలు పెట్టిన తరువాత నన్ను స్పందింప చేసిన ప్రతీ అంశానికీ ఒక కవితారూపం ఇవ్వడం జరిగింది. అదే నా రెండవ ప్రయత్నం **"గుండె చప్పళ్ళు"** అనే నానీల సంకలనం. దీనిలో అన్నీ కూడా 'నా' 'నీ' అనే బేధం లేకుండా వృత్తి, ప్రవృత్తి కలగలిపి పలకరించిన భావస్ఫోరక నానీలు.

నానీలలో 20-25 అక్షరాలలోపు భావాన్ని కుదించడం జరుగుతుంది. నా లోని గుండె చప్పుళ్లని ఇంకొంచం విస్తారంగా పలకరిద్దామని, ఈ కవితా సంకలనాన్ని వెలువరించాను. అన్ని కవితలూ ఒకే పుస్తకంలో వుంటే బాగుంటుందనిపించి "చిరుసవ్వడులు" లోని కవితలను కూడా ఇందులో చేర్చటం జరిగింది.

తల్లీ, తండ్రీ, గురువు, దైవం అన్నారు. అందుకే మాతృమూర్తికి అక్షరాభిషేకం చేస్తూ, **"అమృతత్వం"** కవితతో ప్రారంభించి, తరువాత వరసలో నా తండ్రికి **"అశృనివాళి"** అర్పిస్తూ, నా **'గురువు'** అని చెప్పుకోవడానికి అర్హత వుందో లేదోకానీ, ఆయన పాదాల కింద ఇసుక రేణువుగా తలుస్తూ **"రమణ భగవాన్"** మీద కవిత, నా ఇష్ట దైవం **"సాయి బాబా"** మీద అష్టకం రాయడం జరిగింది. తరువాత కవితలు సామాజిక పరమైనవి. **"రమణ భగవాన్"** కవిత రమణ మహర్షి ఆశ్రమానికి పంపడం, ఆశ్రమ నిర్వాహకులు, నాకవితను **"భగవాన్"** పాదాల చెంతవుంచి, పసుపు కుంకుమలద్ది, ప్రసాదముతోబాటు మరల నాకు పంపించి, హైదరాబాదులోని రమణ కేంద్రంవారు నిర్వహిస్తున్న **"రమణ జ్యోతి"**లో ప్రచురణకు పంపమని లెటర్ రాశారు. **"భగవాన్"** ఆశ్శీస్సులున్న ఈ కవిత **"రమణ జ్యోతి"** మాస పత్రికలో

ప్రచురించారు. ఇది "భగవాన్" నాపై కురిపించిన కరుణ రమణ కేంద్ర ఆశ్రమంవారికి ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

నా యిష్టదైవం, భక్త సులభుడు **"సాయిబాబా"** మీద అష్టోత్తరం రాశాను. దీనిని **"సాహితీ కిరణం"** మాస పత్రికలో **"ఆధ్యాత్మికం"** అనే శీర్షికలో ప్రచురింపబడటం జరిగింది.

ఈ కవితలు చాలామటుకు 'సాహితీ తేజమ్', 'ఆంధ్రప్రభ', 'పత్రిక', 'సాహితీ కిరణం' 'నేటి నిజం', తేజో ప్రభ', 'సచివాలయవాణి', 'పాలనా భాష' మున్నగు పత్రికలలో ప్రచురితమైనవి. మరికొన్ని కవితలు వివిధ కవిసమ్మేళనాలలో పాల్గొని, చదివి ప్రశంశలు పొందినవి వీటన్నిటినీ పేర్చి **"ఊహల వసంతం"** అనే ఈ కవితా సంకలనాన్ని వెలువరించడం జరిగింది. ఈ పుస్తకానికి ముందు మాట రాసి ఆశీర్వదించిన ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు డా॥ ద్వానా శాస్త్రి గారికి ధన్యవాదాలు.

నా కవితలు ప్రచురించిన పత్రిక సంపాదకులకు,

నా ఎదుగదలను ప్రోత్సహిస్తున్న సర్వశ్రీ గుడిబండి వెంకట రెడ్డి గారికి, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పి. విజయ బాబు గారికి వారి సతీమణి శ్రీమతి శారద గారికి, పొత్తూరి సుబ్బారావు గారికి, పెద్దూరి వెంకట దాసుగారికి, విశాలాంధ్ర పబ్లికేషన్ మేనేజర్ ఈశ్వర రెడ్డి గారికి, ప్రఖ్యాత శిశువైద్య నిపుణులు, రచయిత పి.ఎస్. మూర్తి గారికి, చిలుకూరి వెంకటప్పయ్యగారికి.


డి.టి.పి. చేసిన కె. బాలకృష్ణ గారికి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారికి, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మరియు ఫోటోగ్రాఫర్ థామస్ గారికి కృతజ్ఞతలు.

నన్నభిమానించే ఆత్మీయులు, బంధువులు, స్నేహితులతోబాటు నా పిల్లలు 'ఫణీంద్ర', 'ప్రియాంక' నా జీవన యానానికి ఆలంబన అయ్యారు. ఇక మా వారు నాలోని అదృశ్యశక్తి.

*కె. రాజ్యశ్రీ*



# అమృతత్వం



మా అమ్మ తినిపించిన
గోరు ముద్దలు
నా కిప్పటికీ తీయని జ్ఞాపకాలు
ప్రేమతో ఆమె తినిపించిన
ఒక్కొక్క ముద్ద
జీవితంలో నేనెక్కిన మెట్లకు
పునాదిరాళ్ళు

విజ్ఞాన శాస్త్రం అవపోసన పట్టిన అమ్మకు
ఏ, డిగ్రీలు, డాక్టరేట్లు
కొలమానం కాలేవు
నా స్మృతి పథంలో నిత్యనూతమైన
ఆమె బుజ్జగింపుమాటలు
రింగుమంటూనే వున్నాయి

జీర్ణ శక్తి పెరుగుతుందని చెబుతూ
వేడి అన్నంలో వెల్లుల్లి రెబ్బ పెట్టి
మొదటి ముద్ద
ముద్దు ముద్దుగా తిపిపించేది
దేహదారుఢ్యం కలిగిస్తుందని
కధ చెబుతూ
పప్పన్నం ముద్ద
పసందుగా పెట్టేది

బుద్ధి పెరుగుదలకు దోహదకారి అని
సుద్దులు చెబుతూ
అందులో కమ్మని నెయ్యి జోడించేది

శ్రీ లలితాదేవి పూజావిధాన రచయిత
భగవత్ స్తోత్రాల సంకలన కర్త
లలితా సహస్రనామ భాష్య కారులు
భగవద్గీత ఉపన్యాసకులు

వారు దేవీఉపాసకులు

జ్యోతిషశాస్త్ర కోవిదులు
వాస్తు శాస్త్ర నిపుణులు
జాతక పరిశీలనా ప్రజ్ఞులు
దోషనివారణా నిష్ణాతులు

వారు దైవజ్ఞ శిరోమణి బిరుదాంకితులు

శ్రీ మాత స్మరణ నిత్యకంపిత శితాధరులు
భవబంధ విమోచకులు
అజరామరులైన కర్మయోగులు
శ్రీలలితా చరణారవిందులు

వారు పూర్మజన్మ సుకృతులు

ఇంతటి మహోన్నతవ్యక్తికి
తనయగా జన్మనిచ్చిన
మాతకు సదాకృతజ్ఞతలు
ఆ మహామనిషికివే
నా 'అశ్రునివాళులు'

వారు మానాన్న కీ.శే. మహాకాళి వేంకటరావుగారు.



మొఖమల్ బట్టకు సాటిరాని
తన కొంగుతో
సున్నితంగా మూతి తుడిచేది
అమ్మ తనమనే కమ్మని మనసుని
రంగరించి
షడ్రుచుల విరోధి తత్వానికి
అమృతత్వాని ఆపాదించేది
దేవుడు తనకు మారుగా
ఇలకు పంపిన దేవత

అమ్మ

ఆ ప్రేమ మూర్తికి
నాహృదయ ఫలకం మీద
ఆవిష్కృతమైన ఈ కవితతో చేస్తున్నా
అక్షరాభిషేకం.

*(ఆదివారం ఆంధ్రప్రభ 19 జూలై, 2009లో ప్రచురితం.)*

పితృదేవోభవ

# అశ్రు నివాళి

ఆర్థికశాస్త్ర మాస్టర్ పట్టాదారులు
న్యాయశాస్త్ర పట్టభద్రులు
గణాంకశాస్త్ర కోవిదులు
సంస్కృతాంధ్ర ఆంగ్ల భాషా పండితులు

వారు సరస్వతీ పుత్రులు

నటులు, నాటక రచయిత
“రంజని సాహితీ సంస్థ వ్యవస్థాపకులు
“సంక్రాంతి” కళావేదిక స్థాపక అధ్యక్షులు
వర్ధమాన కళాకారుల ప్రోత్సాహకులు

వారు కళోపాసకులు

చదరంగపు ఆటలో ప్రావీణ్యులు
బ్యాట్‌మెంటన్‌లో అగ్రగణ్యులు
క్రాస్‌వర్డ్ పజిల్‌లో బహూకృతులు
కారమ్స్ ఆటలో కడునేర్పరులు

వారు క్రీడానురక్తులు

సత్సంగ నిర్వాహకులు
సనాతన ధర్మ పరాయణులు
ఆధ్యాత్మిక చింతనా పరులు
సుఖదుఃఖములందు సమవర్తులు

వారు స్థితప్రజ్ఞులు



సాహిత్యాభిరుచి
సంగీత మందు అనురక్తి
రచనా వ్యాసంగ కండూతి
గ్రంథపఠనమన్న కడు ప్రీతి

వారు సాహితీ పిపాసకులు

బంధు ఆదరణ
శత్రు సమాదరణ
స్నేహశీలత
దయార్ద్ర హృదయం

వారు పూర్ణ పురుషులు

కార్యదక్షత / పనియందు శ్రద్ధ
సునిశిత పరిశీలన / నైతిక విలువలు
విషయాసక్తి / నిత్య శోధన
దేశాభిమానం / సామాజిక స్పృహ

వారికున్న సద్గుణాలు

తల్లి దండ్రులన్న అభిమానం
గురువు శ్రీ విశ్వనాధవారన్న అమిత గౌరవం
అర్ధాంగియందు ప్రేమానురాగం
పిల్లలపట్ల వాత్సల్యపూరిత క్రమశిక్షణ

వారు కర్తవ్య పరాయణులు

గంగా యమునలను
నీ పాదాల చెంతకు రప్పించావు
దాసగణుని ప్రయాగస్నానం చేయించావు
ప్రార్థనాష్టక రచనకు ప్రేరణ ఇచ్చావు

అగ్ని సంభూతుడవు నీవు
మా పాపాలను ధునిలో ఆహుతి చేసేవు
మసీదును ద్వారకగ మార్చావు
హిందూ ముస్లిమ్ బేధం చెరిపేశావు

నీ విభూతి ధారణయే
ఐశ్వర్య ప్రదాత సదా!
నీనామ సంకీర్తనమే
సర్వరోగ నివారిణి కదా!

శ్రద్ధా సహనాలే
నిను చేరే మార్గాలు సాయీ
నీ జీవన సరళియే
బ్రహ్మపదానికి దిక్సూచి బాబా

*(జనవరి 2010, 'సాహితీ కిరణం' మాస పత్రికలో ప్రచురితం.)*





# శ్రీరమణ భగవాన్

అరుణగిరివాసా!
హే భగవాన్ రమణా!

గోచీపెట్టిన
కోటీశ్వరుడవు నీవు
కిరీటం లేని
సార్వభౌముడవు నీవు
ఉపనిషత్తుల సారానికి
ఆకారం నీవు
ఆధ్యాత్మిక ఆకలికి
సాకారం నీవు

మూర్తీభవించిన పరబ్రహ్మ
నీ దివ్య మంగళ రూపం
సమస్యలన్నింటికీ సమాధానం
నీ మౌన వీక్షణం
పున్నమి వెన్నెల జల్లు
నీ ప్రశాంత మందహాసం
పంచభక్ష్య పరమాన్నం
నీ ఆశ్రమ ప్రసాదం

మా తప్పటడుగులను
సరిచేసేవు
అరమరికలు లేని
అవ్యాజ ప్రేమను కురిపించేవు
కకావికలైన మనసుపై
కరుణామృతము కురిపించేవు
మా చింతలుబాపి
చల్లని స్వాంతన కలిగించేవు

నీ ఆశ్రమంలోని
చెట్టునైనా కాకపోతిని
చల్లని నీడ నిను సేద తీర్చగ
నెమలినైనా కాకపోతిని
నినుగని పరవశించి నాట్యమాడగ
ఉడుతనైనా కాకపోతిని
నీ చేతి గింజలు ఆరగించగ
భూరేణువైనా కాకపోతిని
నీ పాదస్పర్శకు పులకించగ

నిశ్చల ధ్యాన శక్తి
నిరంతర శోధనా శక్తి
నిర్వికార ఆరాధనాశక్తి
అనిర్వచనీయ ఆత్మానంద శక్తి
నాకు ప్రసాదించు భగవాన్
నీ పాదాల చెంత
ఆత్మార్పణ కావించే
భాగ్యాన్ని కలిగించు మహర్షీ

*(ఆగష్టు 2009 'రమణ జ్యోతి' మాస పత్రికలో ప్రచురితం.)*





# నా దైవం - సాయి

నాథా సాయినాథా
అని నీ దరిచేరగనే
ప్రేమతో అక్కున చేర్చుకొనేవు
భయం బాపి అభయ మిచ్చేవు

కడివెడు కాంచనం కన్నా
నీ హృదిచోటుమిన్నని తెలిపావు
భిక్ష యాచించి భక్తులకు
మోక్ష మార్గం చూపించావు

పూర్వ జన్మ వైరం నుండి
పామును-కప్పను రక్షించావు
నీ చెంతకు చేరగనే
పులికి సాయుజ్యం ఇప్పించావు

మసీదు దీపాలను
పుక్కిటి నీటితో వెలిగించావు
చమురు నీయని బేహారుల మదిలో
జ్ఞాన దీపాలను వెలిగించావు

మనసు విహంగమై
ఆకసమున
విహరించిన భావన
ఆ అనుభూతిని
పదిల పరచునంతలో
మెలుకువ గాంచితిని
ఆ మూర్తిని
జ్ఞప్తికి తెచ్చుకొనుటకు
తల్లిడిల్లితిని
ఓహ్!
అవగతమైనది
ఆ మూర్తి
వేరొకరిదికాదు
అది
నీ
నిరామయ
నిశ్చల
చిన్మయానంద
రూపమని
భగవాన్!
ధన్యత నొందినది
నాదు జన్మము.



# దేవతలకు లభించని స్వర్గం

అతిలోక సుందరం
అప్సరసలుండే
నాకలోకం
ఆకలి దప్పులుండవట
అచట
వార్థక్యమంటే
అసలే
తెలియదట
అమృతం సేవిస్తూ
ఎల్లప్పుడూ
యవ్వనంతో
హొయలొలికిస్తూ
ఆట పాటలతో
ఆనందిస్తుంటారట
ఆ స్వర్గాన్ని
అందిపుచ్చుకోవాలని
అర్రులు చాస్తుంటాడు
మనిషి
కానీ
జరా మరణాలు లేని
ఆ మనుగడలో
పస ఏముంది?
అమాయకపు
బాల్యం
మధురోహల
యవ్వనం

తీపి చేదుల
వైవాహిక జీవనం
మాతాపితలుగా
బిడ్డల
ముద్దుమురిపాలను
ఆశ్వాదించే
ఆనందం

అమ్మమ్మా తాతయ్యలుగా
జీవితాన్ని
పండించుకునే
సంతృప్తి

ఆధ్యాత్మిక చింతనతో
కాలం గడిపే వృద్ధాప్యం
షఢ్రుచుల సమ్మేళనం
మధురమైన
మానవ జీవన విధానం
మనిషికి దేవుడిచ్చిన వరం
దేవతలకు లభించని
ఇహలోక స్వర్గం.



# నా మనసేలనో

నా మనసేలనో
వ్యాకులత చెందినది
ఆలోచనలతో
కనులు మూసినంతనే
అలసిన మేను
సుషుప్తిలోకి జారినది
అందు నేనొక కల కంటిని
నా యెద మీటిన
కమ్మని కల అది
అతని బాహువులు
నను ప్రేమగ చుట్టివేసినవి
నా జీవితమున
నేనెన్నడెరుగ
అంతటి భద్రత
నా చుబుకము పైకెత్తి
ఫాలభాగము చుంచించెనతడు
నేనెన్నడెరుగ
అంతటి ఆర్ద్రత
నా కన్నుల కనులు కలిపి
ప్రేమామృతం కురిపించెను
నేనెన్నడెరుగ
అంతటి ప్రేమ
మేనిలో మున్నెన్నడెరుగని
ఒక విచిత్ర కంపన
అతని పరిష్వంగములో
ఒక నిశ్చింత

# మా కార్యాలయం

సచివాలయం
మా కార్యాలయం
ఆనంద విషాదాల సమ్మేళనం
అరవచాకిరీకి నిలయం
అయినా మెప్పుకోలు శూన్యం
అధికారులతో మొట్టికాయలు పడితే
ఓదార్చుకుంటాం
అభినందనలు వస్తే
చాయ్ బిస్కెట్లతో
సెలబ్రేట్ చేసుకుంటాం
పక్కవాడు రాకపోతే
పనిభారం పెరిగిందని విసుక్కుంటాం
జ్వరం తగ్గి ఆఫీసుకు రాగానే
నీరసంగా వున్నావు
ఇంకోరెండు రోజులు
రెస్టు తీసుకోక పోయావా
అంటూ అదే నోటితో జాలిపడతాం
కష్ట సుఖాలు పంచుకుంటాం
చేబదుళ్లు ఇచ్చిపుచ్చుకుంటాం
లంచ్ త్వరగా ముగించి
మెడిటేషన్ క్లాసుకి వెడతాం
ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేసే
హెల్త్ క్యాంపుల్లో ఆరోగ్యం సరిచూసుకుంటాం
మనో వికాసానికి అడపాదడపా
సాహితీ సదస్సులు నిర్వహించుకుంటాం
పదవీ విరమణ చేసే నేస్తాలకు
సత్కారం చేస్తాం



# దుప్పటితో స్నేహం

అమ్మ కప్పుకున్న దుప్పట్లో దూరగానే
ఎన్ని ముద్దు మురిపాలో
ఎన్నెన్ని చందమామ కథలో

ఉన్నట్టుండి ఆరోజు
పెద్దదాని వయ్యావంటూ
ఓ మూల చాపవేసి
పడుకోమన్నప్పుడు
అమ్మ ఇంత నిర్దయగా మారిందేమిటని
బేలగా దుప్పట్లో మొహం దాచుకుని ఏడ్చా
అప్పుడే మొదలయింది
దుప్పటితో నా స్నేహం

నా కలల రాకుమారిడి ఊసులన్నీ
తనతోనే పంచుకున్నా

నా యిష్టా యిష్టాలతో పనిలేకుండా
తమ హోదాకు తగ్గ అల్లుడిని కట్టపెట్టినపుడు
నా కన్నీటిని తనలోనే ఇముడ్చుకుంది

అమ్మని వదిలి వచ్చిన గుబులు
కొత్త మనుషుల మధ్య
దారి తప్పిన లేడి పిల్లలా
బిక్కు బిక్కు మంటున్న నన్ను
తన ఒడిలో సేదదీర్చింది

అమ్మానాన్నలకు చెప్పుకోలేని
సంసార గుట్టు మట్టులన్నీ
తనలోనే భద్రంగా దాచుకుంది

పురిటిగాయాల
నెత్తుటి మరకల నరకయాతనను
తన తెల్లని ఆచ్ఛాదనతో ఓదార్చింది

ముదిమి తనపు
నిరాశా నిస్పృహలను
తన కౌగిట్లో స్వాంతన పరిచింది

నిర్జీవమైన శరీరాన్ని మోసుకొచ్చి
అమ్మలాంటి చల్లని ఒడిని
కడదాకా నాకందజేసి
స్నేహ ధర్మం పాటించింది.



# మళ్ళీ చిగురిద్దామని

పూరేకులాంటి
మనసుమీద
ఒక్కొక్క చితుకు పేర్చి
కొద్ది కొద్దిగా
మంట రగిల్చి
సంసారమనే
రంగుపూలద్దిన
కపట నాటకం
పరువు ప్రతిష్ఠల
పాకులాటలో
మౌనంగా
కాలిపోతూ
ఆశ చావక
ఎదురు చూస్తున్నది
చినుకంత ప్రేమ చూపిస్తే
మళ్ళీ చిగురిద్దామని.

వేసవి స్పెషల్ కోచింగ్ క్లాసులు
కుర్రకార్ల క్రికెట్ ఆటలకి అడ్డకత్తెర వేశాయి

రెడీమిక్స్ పొడులు
వూరగాయల ఘుమ ఘుమల్ని మొగ్గలోనే తుంచేశాయి
దూరదర్శన్ సినిమాలు
సాయంకాలపు షికార్లని మింగేశాయి
కందిరీగసైజు దోమలు
ఆరుబయట మంచాల్ని అటకెక్కించాయి
అందుకే ఈ వసంతం-ఊహలకే పరిమితం
అందులోనే వెతుకుదాం-అనవరత ఆనందం.



సీటుకి తిరిగి రాగానే
ఆర్.టి.ఐ. యాక్టు
క్యాబినెట్ నోటు
కోర్టు నోటీసులు
పబ్లిక్ పిటీషన్లతో
కుస్తీ పడతాం
అధికారుల ఒత్తిడికి టెన్షన్ పడతాం
ఫైల్ మీద ఆర్డర్స్ పడగానే
అంతా మరచిపోతాం
కుటుంబ సమస్యలతో కుమిలిపోయే
సావిత్రికి మనో ధైర్యం కలిగిస్తాం
పెద్దరికంతో ప్రేమగా సలహాలిచ్చే
కామేశ్వరిని గౌరవిస్తాం
గొప్పలకు పోయే సుబ్బలక్ష్మి
ఆఫీసుకి అలవాటుగా
లేటుగా వచ్చే అలివేణి
ఎప్పుడూ హుషారుగా వుండే రమ
దర్పంతో మిడిసిపడే హేమ
గల గల మాట్లాడే గీత
నవ్వుల పువ్వుల రోజా
అందరూ ఆత్మీయులే!
పుట్టిన రోజైనా
పెళ్ళి రోజైనా
ఆఫీసులో స్వీట్లు
పంచుకుంటేనే ఆనందం
కలతపడిన మనసులకు
ఓదార్పు మా కార్యాలయం
కష్ట సుఖాలు పంచుకునే
ప్రేమాలయం.

*(సచివాలయ చేతన వికృతి నామ ఉగాది కవిసమ్మేళనం, మార్చి 2010)*

# పెళ్లి చూపులు

నును సిగ్గు మొగ్గనై
క్రీగంట
అతడిని చూశా
నామేని
మేలిమి బంగారం
నాన్న ఇచ్చే
కట్నకానుల మీద
తన భవిష్యత్ పునాది
నిర్మించు కోగలనా అని
అంచనా
వేస్తున్నట్టు
అతని చూపులు
దెబ్బతిన్న
ఆత్మాభి మానం
బాణం తగిలిన
పక్షిలా
గిలగిలలాడింది.



# ఊహల వసంతం

వసంతమనగానే
షడ్రుచుల వుగాది పండుగ
మామిడి పిందెల వగరులు-కోయిల కుహూ కుహూ గానాలు
చిన్నారుల వేసవి సెలవుల కేరింతలు
హాయిని గొలిపే మల్లెల చల్లదనాలు
ఇల్లాళ్ళ పుట్టింది ప్రయాణాలు
నోరూరించే వూరగాయ ఘుమ ఘుమలు
కుర్రకార్ల క్రికెట్ ఆటలు
సాయంకాలపు షికార్లు
ఆరుబయట మంచాలు
ఎన్నో ఎన్నెన్నో మధు రోహాలు స్ఫురిస్తాయి
ఊహల్లో విహరింప చేస్తాయి.

కానీ
ఈసారి వసంతం-లేత్రాయంలో ప్రౌఢత్వాన్ని సంతరించుకుంది
వుగాది రాకుండానే-మామిడి పిందెల దశదాటి
పండ్లు కాయలవరకు దూసుకుపోయింది
వసంతంలో ముసలి తనంలా
దాహం తీరలేమోనన్న భయంతో
కోయిల కుత్తుక బిగిసిపోయింది

సమ్మర్ స్కూళ్ల ఆవిర్భావంతో
చిన్నారుల కేరింతలు మూగపోయాయి
వ్యాట్ చలువతో
ధరలకి రెక్కలొచ్చి మల్లెలు వేడెక్కాయి
భాగ్యనగర దర్శనం కొరే బంధువులు
ఇల్లాళ్ల పుట్టింటి ప్రయాణాలు మొక్కుబడి చేశాయి

# ప్రాచీన హోదా

దేశ భాషలందు తెలుగు లెస్స - అనిపించుకున్న భాష
ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ - అని కొనియాడబడిన భాష
తేనెకన్న తీయనిదని - బిరుదులందిన భాష
కమ్మని మీగడ వంటి తెలుగు భాష.

త్యాగయ్య గళములో - రాగరంజితమై - తరించిన భాష
అన్నమయ్య భావజలధిలో ఓలలాడిన భాష
రామదాసు పలుకులో - తేనె లొలికిన భాష
పంచదార పాకము కన్న తీయనైన తెలుగు భాష.

ప్రాచీన శాసనాలు తెలుగునుడికి దర్పణాలు
సింధు నాగరికత నాటికే ఉనికివున్న భాష
హాలుని గాథాసప్తశతిలో వెలుగులీనిన భాష
ఆదికవి నన్నయ్య కావ్యంలో
అమృతం చిందించిన భాష.

ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన భాషకూ
భాషాభిమానులకూ
సర్వధారి సంవత్సరం మోదం చేకూర్చింది
తెలుగు బిడ్డను పరవశంలో మునకలు వేయించింది
తెలుగు భాషకు 'ప్రాచీన హోదా' లభించింది
మన అవతరణ దినోత్సవాన్ని
ఆనంద హేలగా మార్చింది.

ఇది తెలుగు తల్లికి నూతన పట్టాభిషేక మహోత్సవం
తెలుగువారికి దక్కిన మహోన్నత గౌరవం!
అయితే! ప్రస్తుతంలోకివస్తే!

తెల్లవాడి రాజ్యం తెల్లారి ఏళ్ళు గడిచినా
వాడి భాష మాత్రం ఇంకా రాజ్యమేలుతూనేవుంది.



# పోలిక

సినీ హీరోలకూ
రాజకీయ
నేతలకూ
దగ్గర పోలిక
ఎప్పుడూ
వార్తా పత్రికల
హెడ్ లైన్స్‌లో
ఉండాలనుకుంటారు
వయసు మళ్లినా
నాయకులుగా
చలామణీ
కావాలంటారు
ఇద్దరికీ
కావాలి
ప్రజల
అండ దండలు
అవి లేనినాడు
అవుతారు
జీరోవాల్టు
బల్బులు.

# చిరుగాలి

గాలీ చిరుగాలీ
నీ ఉనికే ఎంతో హాయి
మంద గమనగా వచ్చి
మధురోహలు నింపేవోయీ

పంటకాలువ మీదుగ వీచి
ఎద దోచుకుపోయేవు
చికాకులను దూరం చేసి
ఉల్లాసం నింపి పోయేవు

నీ స్పర్శ సోకగానే
పసిపాప కేరింతలు కొట్టేను
పండు ముసలి మోమున
ఆనందం చిందులు వేసేను

పడుచు గుండె గుబుళ్లకి
పునాది నీవే నోయీ
ఆరుబయట ముచ్చట్లకి
ఆహ్లాదానివి నీవేనోయీ

సాయంకాలపు షికార్లకి
నీ తోడుంటేనే కద హాయి
కమ్మని కవితలల్లగ
కవులకు ఆలంబన వోయీ

పల్లెగాలిని మరిచామోయీ
పట్నంలో మరగాలే దిక్కోయీ
కరెంటు కోతకు బందీలమోయీ
నీ ఊహతో బతికేమోయీ

*(సెప్టెంబరు 2009, 'సాహితీ కిరణం' మాస పత్రికలో ప్రచురితం.)*



# రంభ

రంభలాంటి
భార్య కోసం
వెతుకులాటలో
యవ్వనం
కరిగి నీరయింది
దిగులుతో
బట్టతల
వచ్చేసింది
ఇంకో
బట్ట తలను
పెళ్ళి చేసుకుని
జీవితంతో పడ్డాడు
రాజీ.

# యువత

ఆశయాల వేటలో
ఉన్నత భవితకోసం
మాతృభూమిని వదిలి
విదేశాలకు
పయనమవుతున్నారు
భారతీయ యువత

పుట్టి పెరిగిన వూరికీ
పెంచిన మమకారాలకీ
వేడుకలకూ
పండుగ సంబరాలకూ
దూరంగా
వున్నత విద్యకోసం విదేశాలకు
తరలుతున్నారు మన యువత

వూడ్చుకుంటున్నారు
వండుకుంటున్నారు
గిన్నెలు కడుక్కుంటున్నారు
బట్టలుతుక్కుంటున్నారు
వున్నత ప్రమాణాలకోసం
విదేశీగడ్డ మీద మన యువత

సద్దికూడు తింటున్నారు
చదువుకుంటున్నారు
పార్ట్‌టైమ్‌లు చేస్తున్నారు
పబ్బం గడుపుకుంటున్నారు
అష్టావధానం చేస్తున్నారు
విదేశీ విద్యకై మన యువత



అమృత మూర్తి అమ్మను మృతురాలివలె మమ్మీ
అని పిలచుకుంటూ మురిసిపోతున్నాం.

ఇద్దరు తెలుగువాళ్ళు ఎదురైతే
పరభాషలో పలకరించుకుంటున్నాం
ఇదీ నేటి దుస్థితి.

ప్రాచీన హోదా వచ్చిందని సంబరాలు జరుపుకోవడం కాదు
ఇకనైనా
తెలుగు విందాం
తెలుగు మాట్లాడదాం
తెలుగు చదివిద్దాం
తెలుగునే శ్వాసిద్దాం.

మాతృభాషను గౌరవిద్దాం
తెలుగు వాడినని - గర్వపడదాం!

*తెలుగు భాషకు ప్రాచీన హోదా వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ వారు నిర్వహించిన తెలుగు భాషా మహోత్సవాలలో కవిసమ్మేళనం నిర్వహించి కవితను చదివిన సందర్భంగా (06.12.2008).*

# విత్తుఘోష

నేనొక విత్తును
ఆడుతూపాడుతూ చల్లగాలికి ఎగిరొచ్చి
ఆయింటిలోగిలిలో వాలాను
భూమాత ఒడిలో పురుడు పోసుకుని
చిన్న చిగురుగా మొలకెత్తి
ప్రపంచాన్ని ఆశ్చర్యంగా ఆనందంగా తిలకించా
నన్ను చూసి మురిసి
నాతో స్నేహం చేసింది ఆయింటి చిన్నారిపాప
యుక్తవయసుకు వచ్చిన పాపతో బాటు
నేనూ అందంగా ఠీవిగా
పూలూ కాయలతో కంటికింపుగా తయారయాను

పూజకు పూలు కోస్తూ ఆప్యాయతనిండిన
చూపులతో నన్ను పలకరించేది
ఆయింటి మహాలక్ష్మి
ఇల్లాలిగా మారిన పాప
తన భర్త ఊసులన్నీ
నాతోనే పంచుకునేది

నా నీడన మంచం వేసుకుని
కష్ట సుఖాలు వినిపించేవాడు
ఇంటి యజమాని

వారి ఆప్యాయత అనురాగాలతో
నా జీవితం మూడు పువ్వులూ
ఆరు కాయలుగా వర్ధిల్లింది



ఆయింటిలో జరిగే అన్ని విషయలకూ
మౌన సాక్షిగా పెద్దరికంతో వ్యవహరించాను

ఇంటికి నీడగా ఆకలికి అమ్మగా
అలరించే నన్ను
యజమాని కొడుకు
ఆకాశహర్మ్యాలు నిర్మించాలనే తపనతో
కొడవలితో నరికి అడ్డుతొలగించమని
మేస్త్రీకి పురమాయిస్తున్నాడు
గడ్డకట్టించే శిశిరానికి
చలించనినేను
అశనిపాతంలాంటి ఆ మాటలకు
గజగజ వణికాను

అసలు అలాంటి రోజు
నా జీవితంలో వస్తుందనుకోలేదు
శిథిలపత్రాలతో మోడుగా మిగిలినా
వసంతం కోసం ఎదురుచేశానేకాని
ఏనాడూ కుంగిపోలేదు

కానీ! ఈనాడు
నా ఉనికినే కాలరాస్తుంటే
ఎవరితో మొరపెట్టుకోవాలో తెలియక
భీతావహనై తల్లడిల్లుతూ
నన్ను పెంచి పెద్ద చేసిన
ధరణిమాత ఒడిలో తలపెట్టి
పొగిలి పొగిలి ఏడ్చా
పచ్చని నా తనూలత
వడలి వాడి
మట్టిలో కలిసి పోయింది.

*(తెలుగు భాష వైభవ పరిరక్షణ సంస్థ నిర్వహించి వికృతి నామ కవి సమ్మేళనం)*

# సాక్షీ భూతుడు

రాత్రి నిద్ర
సరిపోలేదేమో!
బద్ధకంగా
ఎర్రబారిన కళ్లతో
నిద్రలేచాడు
పాపం కష్టజీవి
ఆదివారం కూడా
సెలవు లేదు
కర్తవ్యపాలనలో
అలసి సొలసి
కాస్త ఆలస్యంగా
నిదుర లేద్దామంటే!
అతడు
ఉదయ ఘంటికలు
మోగించక పోతే
గుడిలో దేవుడికి
ధూప దీప
నైవేద్యాలుండవు
అతడి
కిరణ జన్యసంయోగం కోసం
ఎదురు చూస్తుంటాయి
చెట్టు చేమలు
అతడిరాక కోసం
నిరీక్షిస్తుంటాయి పక్షులు
గూడువదిలి
హాయిగా విహరించడానికి
అతడి
సమయపాలనమీదే
ఆధారపడుతుంది
జనజీవనం



జ్వరం వచ్చినా
మందువేసే దిక్కులేక
అమ్మకు తెలిస్తే ఏడుస్తుందని
ఒంటరిగా దుఃఖాన్ని
దిగమింగుకుంటున్నారు
పడరానిపాట్లు పడుతున్నారు
విదేశాలలో మన యువత

అయినా మొక్కవోని ధైర్యంతో
ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారు
డిగ్రీలమీద డిగ్రీలు చేస్తున్నారు
హైటెక్ ఉద్యోగాలు సంపాదిస్తున్నారు
విదేశీగడ్డమీద మన యువత

బాధ్యతలు తెలుసుకుంటున్నారు
బంగారు భవితను
నిర్మించుకుంటున్నారు
వున్న వూరికీ, కన్న వారికీ పేరుతెస్తున్నారు
మాతృదేశానికి గర్వకారణమవుతున్నారు
విదేశాలకు పయనమైన మన యువత.

*(సాహితీ కిరణం డిసెంబరు, 2008)*

# పుస్తక సారం

పుస్తకానికీ
జీవితానికీ
అవినాభవ
సంబంధం

అక్షరాలతో
జీవిత లక్ష్యాలకు
గవాక్షాలు తెరుస్తుంది పుస్తకం

పుస్తకం
మధ్యపేజీలో నెమలి ఈకలా
బాల్య సౌరభాన్ని ఆశ్వాదిస్తూ

పుస్తకం మొదటి పేజీ
చదువుతున్నంత ఫ్రెష్‌గా
ప్రతిరోజూ జీవితాన్ని ఉత్సాహవంతంగా

తెల్లకాగితంలా
నిస్సారంగా కాకుండా
జీవితంలోని కష్టసుఖాలను సమాదరిస్తూ

తెరచిన పుస్తకంలా
కల్మష రహితంగా
ఈర్ష్యా అసూయలకు అతీతంగా

ఆఖరి పేజీలాంటి
ఆఖరి మజలీని
ఆ పరాత్పరుడికి అర్పణ కావిస్తూ
అర్థవంతంగా జీవించాలి
ఇదే పుస్తకసారం.

*(పుస్తకం అనే అంశం మీద సాహితీ స్రవంతి కవి సమ్మేళనం డిసెంబరు, 2009)*



# లక్ష

లక్షకే కారని
టాటా వూరిస్తే
జనమంతా
ఎగబడ్డారు
బిలబిల
లాటరీలో
మొదట
తమకే
రావాలని
ఎదురు చూపుల
తహ తహ
కారైతే చౌకగా
వచ్చింది కానీ
పెట్రో ధరల
మంటలు చూసి
గిల గిల
గుంతల మయమైన
మహానగర
రహదారుల్లో
ఏకీలు కాకీలు
వూడొస్తుందేమోనని
విల విల.

*(7 జనవరి, 2009 నేటి నిజంలో ప్రచురితం)*

చిన్నపుడు మమ్మల్ని కిడ్డీ హోమ్‌లో వేశావు
నిన్ను ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో చేరిస్తే తప్పేంటనే పుత్రరత్నాలు
పిల్లల్ని నెత్తిన పెట్టుకుని ఈ తీరుకు తెచ్చావు, అనుభవించు
అంటూ ముసలి తనంలో కూడా దెప్పి పోడిచే భర్త

భర్త ముందుపోతే
సాంఘిక కట్టుబాట్లతో వేధించే బంధువులు
తానే ముందుపోతే
కాటికి పంపటానికి వంతులు పోయే సంతానం.
ఇన్నింటినీ భరిస్తూ - అన్నింటినీ అధిగమిస్తూ
పొలంనుంచి - గగనతలం వరకు
సర్వత్రా తానైన సహస్రావధాని - ఆమె.

*(సచివాలయ వాణిలో ప్రచురితం, ఒంగోలు తెలుగు మహాసభలో పలువురి ప్రశంశలు పొందినది.)*



రోజూ వుండే పనేగా! అని
ఎప్పుడైనా చంద్రుడితో
కాసేపు దోబూచులాడితే
గ్రహణం పట్టిందంటూ
ఉపవాసాలూ పూజలూ!
మైల సోకిందంటూ
స్నానాలూ, జపాలూ!
జంతు జాలాల చేసే
నానా హడావిడితోబాటు
అప్పుడే పొద్దు గూకిందా
అని నిరాశగా
కిచ కిచ మంటూ
పక్షులు తమ గూళ్ళకు
తిరుగు ప్రయాణం!
ఏమిటీ?
భూగోళంలో ఇంత
గందరగోళం? అని
ఆశ్చర్యపడుతూ
బయటకు
తొంగి చూసేసరికి
హమ్మ! దొంగ దొరికాడంటూ
సంబరంగా
ఊపిరిపీలుస్తుంది భూమి
హా! హతవిధీ! అనుకుంటూ
మళ్లీ
కర్తవ్య నిర్వహణకు
సిద్ధమవుతాడు
అతడే
సకల చరాచర జగత్తుకీ
సాక్షీ భూతుడు!
దినకరుడు.

# మేఘమాల

వినీకాశంలో హాయిగా విహరించే
నీలినీలి మేఘమాలిక
శీతల పవన స్పర్శతో పరవశిస్తావు
చల్లని పన్నీటి జల్లు కురిపిస్తావు
మోడువారిన జీవిని పులకింపజేస్తావు
బీడువారిన భూమిని చిగురింప చేస్తావు
పల్లె గాలినీ పిల్లగాలినీ మోసుకొస్తావు
పండు ముసలినీ పడుచుగుండెనీ
సమానంగా పలుకరిస్తావు
మలయ మారుత మానవత్వాన్ని చిలకరిస్తావు
రౌడీలు రామయ్యలు ఒకటే నీ డిక్షనరీలో
సర్వమానవ సమానత్వమే నీ వూపిరి
సర్వ సృష్టికి జీవనదానమే నీ తొలకరి
గరళాన్ని మింగి భువనాన్ని నిలిపాడు నీలకంఠుడు
కాలుష్యపు కాఠిన్యాన్ని గ్రహించి
కమనీయ ధారల్ని కురిపిస్తావు నీవు
రాజకీయ రక్తపాతాలతో తడిసిన నేలను
నీ అమృతాంతరంగంతో ప్రక్షాళన చేయి
భారతం గుండెల్లో రగులుతున్న ఉగ్రవాదకీలల్ని
నీ శాంతి ధారలతో చల్లార్చు.

*(జూన్, 1997 తేజో ప్రభ పత్రికలో ప్రచురితం.)*



# సహస్రావధాని

ప్రసవానికి ప్రభుత్వాసుపత్రికెడితె
బిడ్డను మాయం చేసే ఆసుపత్రి సిబ్బంది
దొరికిన బిడ్డ తనదేనని గుండెలవిసేలా ప్రాధాయపడినా
డి.ఎన్.ఎ. రిపోర్టు వచ్చిన తరువాతే అప్పగింతనే వైద్యులు.
బిడ్డను ఆర్తిగా అక్కున చేర్చుకుందామంటే
ఆడపిల్లను కన్నందుకు దోషిలా చూసే అత్తమామలు
రాగింగ్ చేసి వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తే
తమ కాలేజీ ఆవరణంలో జరగలేదని
తప్పించుకునే యాజమాన్యాలు
అత్యాచారం జరిగిందని న్యాయం కోసం అర్థిస్తే
సాక్ష్యం చూపమనే న్యాయాధికారులు
వుద్యోగినులపై లైంగిక వేధింపులని విన్నవించుకుంటే
తిరుగుబోతుని బిరుదులిచ్చే అధికారగణాలు
మరింత కట్నం తెమ్మని హింసిస్తున్నారని రిపోర్టు ఇస్తే
వ్యభిచార నేరం మోపి అరదండాలు వేసే రక్షకభటులు
ఆస్తిహక్కు బిల్లు అమల్లోకి వచ్చినా
వాటాకొస్తుందని పుట్టింటికి దూరంచేసే అన్నదమ్ములు
పెళ్ళిళ్లు చేసి బాధ్యత తీరిందనుకుంటే
మనువలు-మనవరాళ్ల పెంపకానికి
అమెరికానుంచి పిలుపులు
కోడలొచ్చిందికదా - ఆసరా అవుతుందనుకుంటే
కూతురుకేకాని - కోడలికి చేయవా?
అని దెప్పిపొడిచే కొడుకులు

అమ్మ ఎవరో తెలీదు
అయ్య ఎవరో తెలీదు
తెలిసిందల్లా
పేగులు మెలేసే ఆకలి ఒకటే!
పొట్టనిండటం కోసం
వీపున మూటలు మోస్తే
బాలకార్మికుల చట్టమంటూ
నోటికాడ కూడు లాగేస్తుంటే
దిక్కుతోచని అయోమయపు
అనాథలం మేము - బాలకార్మికులం మేము

బుద్ధిగా చదువుకుంటే
బువ్వ పెడతారని
సర్కారు బడికిపోతే
బర్రెలెవ్వరు కాస్తారని
గొడ్డును బాదినట్లు బాదారు
బడిలో తగినంత హాజరు లేకుంటే
తన ఉద్యోగానికి మోసం వస్తుందని
పంతులు చెవి మెలేసి మరీ
తీసుకుపోయాడు
రెంటికీ చెడ్డ రేవడిగా మిగిలిన
అనాథలం మేము - బాలకార్మికులం మేము

ఎన్ని అగచాట్లు పడినా
మట్టిలో మాణిక్యాలుగా
మాలోనూ మేధావులున్నారంటూ
'స్లమ్‌డాగ్ కరోడ్‌పతి'
సినిమాలో చూపించారు
ఔరా! అంటూ ప్రపంచ మేధావులు
ముక్కున వేలేసుకొని
అనాథలమైన మమ్ము
'ఆస్కార్' అవార్డుతో
సత్కరించారు.

*('మేడే' సందర్భంగా సాహితీ కిరణం, మే 2009)*



# కర్మఫల త్యాగి

కార్యేషు దాసి నుంచి
శయనేషు రంభ వరకు
అన్ని పాత్రలూ నీవే
ఓ ఇంతీ

రోడ్లు వూడ్చినా
రోదసిలో నడిచినా
ప్రతిభ నీదే
ఓ చామంతీ

అశ్లీల పోస్టర్లు చింపాలన్నా
అయేషాకి న్యాయం జరగాలన్నా
తెగువ నీదే
ఓ పూబోణీ

సంతూర్ సబ్బయినా
బాగ్‌పైపర్ విస్కీ అయినా
అట్టమీద బొమ్మ నీదే
ఓ విరిబోణీ

సామాజిక రచనలకైనా
బుల్లితెర సీరియల్స్‌కైనా
కథా వస్తువు నీవే
ఓ లలనా

పబ్బుల్లో స్టెప్పులకైనా
భగవంతుని భజనలకైనా
ఆలంబన నీవే
ఓ మగువా

బెల్టు షాపు ముయ్యాలన్నా
కుళాయి నీళ్లు రావాలన్నా
పోరాటం నీదే
ఓ వనితా

మానవత చాటడానికైనా
మానవ బాంబుగా మారడానికైనా
ఉపకరణం నీవే
ఓ రమణీ

దీపం పథకమైనా
పావలా వడ్డీ ఋణమైనా
ఓటు గురి నీవే
ఓ పడతీ

భావిపౌరుల భవితనీ
భారతీయ సంస్కృతినీ
కాపాడేదీ నీవే
ఓ సుదతీ

ఇన్నింటికి కారణ భూతివైనా
మెప్పు కోలుకి ఎదురు చూడని
కర్తవ్య పరాయణత నీది
కర్మఫల త్యాగివి నీవు
ఓ నారీ

*(ఆరాధన కవి సమ్మేళనం 2008)*



# బాలకార్మికులం మేము

చట్టాలెన్నున్నా
అవి అయినవాళ్ళకి చుట్టాలే!
వెట్టి చాకిరీ చట్టం వుంది
కానీ బంగ్లాలో చాకిరీ నుంచి విముక్తి లేదు
కడుపునిండా పట్టెడన్నం తిన్నది లేదు
వంటినిండా బట్ట కట్టినది తెలీదు
దొరలకు ఎక్కసమై పారేసిన
బిర్యాని పొట్లాల కోసం
కుమ్ములాడుకుంటూ
కుక్కలతో పోటీ పడుతున్న
అనాథలం మేము - బాలకార్మికులం మేము

పగలంతా చిత్తుకాగితాల వేట
రాత్రికి చెత్తకుండీల మాటున
బిక్కు బిక్కు మంటూ
వీధికుక్కల పక్కన
ఒకింత చోటు చేసుకుని
గోనె సంచిలో కాళ్ళు ముడుసుకొని
కునుకు తీసే
అనాథలం మేము - బాలకార్మికులం మేము

బడాబాబులు చేసిన
నేరాలను మామీదకు తోసి
ఒప్పుకోమని
మక్కెలిరగదన్నుతుంటే
ఉప్పుతిన్న విశ్వాసానికి
నోరెత్తక తన్నులు తింటున్నాం
చాకిరీయే తప్పు చేతివాటం తెలియని
అనాథలం మేము - బాలకార్మికులం మేము

# సంక్రాంతి హేల

చలిపులిని తరిమికొడుతూ
తిమిరంతో సమరం చేస్తూ
భోగి మంటల కోలాహలంతో
దినకరుడిని మేలు కొలుపుతూ
అడుగిడింది సంక్రాంతి లక్ష్మి
తెలిమంచు చీల్చుకుని
బద్ధకంతో ఒళ్లువిరుస్తున్న
సూర్యుడికి స్వాగతం పలుకుతూ
ఇంటి ముంగిట తీర్చిదిద్దిన
రంగుల రంగవల్లికలు
హరిలోరంగహరీ అంటూ
హరినామ సంకీర్తనతో
శుభోదయం చెపుతున్న హరిదాసు
డూడూ బసవన్నల సన్నాయి రాగాలు
పిల్ల తెమ్మెరలతో కలసి
పరవశంగా పండుగ సందడిని
మోసుకొస్తున్నాయి
చేతికందిన పంటతో
సంతృప్తి నిండిన గుండెతో
రైతు ఇంట ఆనంద హేల
పెరట్లో అరిసెలు వండడానికి
కొత్తబియ్యం దంపుతూ
మగువల ముచ్చట్లు సందడి
డాబా మీద పతంగుల పోటీలతో
కుర్రకారు కేరింతల హోరు
కోడి పందాల జోరుతో
కోలాహలం నిండిన వీధులు
వరండా వాలు కుర్చీలో
మీసాల చాటు సంబరాన్ని దాచుకుంటూ



# ఏల విరుద్ధముగ నడచు

పూవులు పరిమళించు
మేఘము వర్షించు
కోయిల కమ్మని పాటపాడు
తరులు చల్లని నీడనిచ్చు
గాలి హాయిగ వీచు
నది తీయని జలమునిచ్చు
ఇవి అన్నియు
పరోపకారముతో జీవించు
మరి! మనిషి
ఏల విరుద్ధముగ నడుచు?

# మన జనమే మనబలం

ఆరు పదులు దాటిన
స్వతంత్ర్య భారతంలో
ఎ.కె. 47 అండతో
జెండా ఎగురుతోంది
ప్రజాస్వామ్యం
బంధువులతో నిండి
రాచరికాన్ని
తలపిస్తోంది
వ్యవసాయ వెన్నెముక
అయిన దేశం
రైతుల ఆత్మహత్యల
నిలయంగా మారింది
ప్రాంతీయ, భాషా, వర్గ
పోరాటాలతో
జాతి నిర్వీర్యమవుతోంది
ఎవరు గెలిచినా
ఒరిగేదేముందని
ఓటు వేయడానికి నిర్వేదం
ద్రవ్యోల్బణం పెరిగిందని
కరువుభత్యం
పెరుగుతూపోతోంది
సంచులతో డబ్బు పట్టుకెళితే
దోసిలితో సరుకు వస్తోంది
విదేశీ జబ్బులు దిగుమతయి
జనం మృత్యువాత పడుతున్నారు
జాతీయ, అంతర్జాతీయ
ముష్కరుల దాడికి
అమాయకులు బలవుతున్నారు



అరవై ఏళ్లలో
అరవై కోట్ల
జనాభాను పెంచుకున్నాం!
"ఉప్పు" సత్యాగ్రహం చేసిన
'గాంధీ'ని మరచి పోతున్నాం
"కంది" పందకు అమ్ముతున్న
"గాడ్సే" ల కొమ్ముకాస్తున్నాం!
ఎక్కడుంది లోపం?
ఏమిటి మన కర్తవ్యం?
రండి! ఒక్కటై కదలిరండి
ఓటు బలంతో
రాజకీయ ప్రక్షాళన కావిద్దాం
వర్గవైషమ్య రహిత
సమాజానికి నడుం కడదాం
నల్లబజారును
నడిరోడ్డులో ఎండగడదాం
వేతన పెంపుకాదు
ధరల నియంత్రణకు
పాటు పడదాం
తులసి మొక్క వైద్యంతో
"స్వైను" ను తరిమి కొడదాం
కిరాతక 'కసబ్'లను
రూపుమాపుదాం
మన జనమే
మన బలముగా
జాతిపిత నేర్పిన
అహింసావాదంతో
ప్రపంచ శాంతి
సారథులమవుదాం.

*(శ్రీశ్రీ శత జయింతి ఉత్సవాల సందర్భంగా)*

# పున్నామ నరక విముక్తుడు

పుట్టింటి అరణంగా
నాకిచ్చిన ఇంటి స్థలం
కొండంత ప్రేమతో
కొడుకు పేర రాశాను
పెద్ద భవంతి వెలిసింది
ఇద్దరూ ఉద్యోగం చేస్తేగానీ
గడవని రోజులంటూ
ఉద్యోగస్తురాలిని
కోడలిగా తెచ్చాడు
ముద్దుమురిపాలతో
మనుమలను
పెంచి పెద్ద చేశాను
జీవితంలోని
ఆఖరి మజిలీకి
దగ్గరయ్యాను
ఇంటి మహారాణిలా
వెలిగిన నాకు
పాత సామానుగదిలో
ఒకింత చోటు
గిరి గీసి మరీ ఇచ్చాడు
వాళ్ళు తినగా మిగిలినది
కతకటానికి
పిలిచినపుడే రావాలి
ఒంట్లో నలతగా వుందంటే
ఊరికే తిని కూచుంటే
అలానే వుంటుందంటూ
ఈసడింపు
కడుపులో కష్టం ఎవరికైనా



గాంభీర్యం నటిస్తున్న నాన్న
అప్యాయత అనురాగాలను
కలగలుపుతూ
కమ్మని వంట చేస్తున్న అమ్మ
పిండి వంటలతో
విందు భోజనాల మధ్య సరదా కబుర్లు
కొత్తగా పెళ్లయిన
అక్కాబావల సరససల్లాపాలు
సాయంకాలం చిన్నారులకు
దిష్టితీసే కార్యక్రమం
భోగిపళ్ల పేరంటం
అటకమీద నుంచి
పాతబొమ్మలను దింపి
వాటికి కొత్తగా కొన్న
సీతారాముల బొమ్మను చేర్చి
సంస్కృతికి అద్దం పడుతూ
తీర్చిదిద్దిన బొమ్మల కొలువు
పట్టుచీరల రెపరెపలతో
పేరంటాళ్ళ హడావిడి
పల్లె ముంగిట్లో పసందైన
నాటి సంక్రాంతి సందడి
ఉరుకుల పరుగుల
నగర జీవితానికి
వలస వచ్చిన పక్షులం
అలసిపోయిన
సంస్కృతీ సాంప్రదాయాల నడుమ
యాంత్రికంగా మారిన జీవితం
హైటెక్ ఉద్యోగంతో అటకెక్కిన
నేటి సంక్రాంతి సంబరం.

*(కళావని నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కవి సమ్మేళనం, జనవరి 2010)*

# ఎన్నికల హడావిడి

మళ్ళీమొదలయింది
ఎన్నికల హడావిడి
నాయకులకు సరిగా
నటించడం రాదేమోనని
నటులంతా నాయకులవటానికి
క్యూ కట్టారు

ముక్కు చీమిడి బిడ్డను
ముద్దుచేసేవారొకరు
పండు ముసలికి
అన్నం తినిపించేవారొకరు
గుడిసెలో పరుండేవారొకరు
అంబలి తాగేవారు మరొకరు

మండుటెండలో పాదయాత్రలు
గెలిచాక ఎ.సి. రూములో
సుఖాసీనులవటానికేగా!
అమలు చేయలేని
వరాల జల్లులు కురిపిస్తున్నారు!
తరువాత నిబంధనలు
అడ్డమొచ్చాయని చెప్పవచ్చుగా!



పార్టీటికెట్లన్నీ బంధువర్గాలతో
నిండిపోతున్నాయి
ప్రజాస్వామ్యం ముసుగులో
రాచరికాన్ని పునరుద్ధరిస్తున్నారు
అరవై రెండేళ్ల స్వాతంత్ర్యానంతరం
మళ్లీ వెనక్కి వెడుతున్నామేమో?

ఏ పార్టీని గెలిపించినా ఏమున్నది ఘనత
పదవి వచ్చాక నేతలందరిదీ ఒకే బాట
సగటు ఓటరు ఎదురు చూస్తున్నాడు
ఆశగా
వర్గవైషమ్యాలు లేని సమాజం కోసం
రక్తపాతం లేని ఎన్నికల కోసం
భరతజాతి పురోగతే నా 'ఎజెండా'
అనే నాయకుడి కోసం.

*(ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సందర్భంగా సాహితీ కిరణం ఏప్రిల్ 2009)*

# P.M.

తెల తెల వారుతూనే
ఆమె తలుపు తడుతుంది
వచ్చీరాగానే తన మంత్రదండంతో
ఇల్లూ వాకిలీ గిన్నెలూ బట్టలూ
తళ తళ లాడిస్తుంది
మాయమయి పోతుంది
ఒక్కరోజు ఆమె రాకుంటే
ఇంటి స్వరూపం మారిపోతుంది
చిరు నవ్వుతో కాఫీ అందించే
శ్రీమతి మోము రుస రుస
వంటింట్లో గిన్నెలు ఢమ ఢమ
అమ్మ కోపానికి బిక్క మొహంతో
పిల్లలు విల విల
టిఫిన్ అయిందా అని అడగాలంటే
నా గుండె లబలబ
ఏదో అర్జెంటు పని వుందంటూ ఆఫీసుకి
ముందస్తుగానే ఉడాయించా!
శ్రీమతిని ప్రసన్నం చేసుకునేందుకు
సాయంకాలం సినిమా టిక్కెట్లతో
ఇంటికి చేరా
మరునాటి ఉదయం ఆమె ప్రత్యక్షమవగానే
శ్రీమతి మోము కళ కళ
కాఫీతో బాటు మందు గోలీ ఇచ్చి
పరామర్శల పరంపర
వాతావరణం తేలికైనందుకు
బ్రతుకు జీవుడా అంటూ
ఊపిరి పీల్చుకున్నా!
ఆమె ఎవరో ఈ పాటికి
మీకు తెలిసేవుంటుంది
ప్రతి ఇంటికీ
P.M. లాంటి మనిషి
అదేనండి పని మనిషి.



చెప్పుకుందామంటే
బయటకు రాకుండా
గదికి తాళం
పక్క తడిపి నిద్ర పాడు చేసినా
ముద్దుగా అక్కున చేర్చుకున్న నన్ను
కాలకృత్యాలకు లేవలేని స్థితిలో
వృద్ధాశ్రమానికి తరలించాడు
ఆప్యాయత కొరవడిన
వంటరితనం
కన్న కొడుకు దగ్గర
పరాయితనం
దిక్కులేని నా
మరణ వార్త అందగానే
అన్ని పనులూ చక్కపెట్టుకొని
అటునుంచటే
వల్ల కాటికి పంపడానికి
ఏర్పాట్లు చేసుకుని
మరీ వచ్చాడు
నే పోయాక
పున్నామనరకం నుండి
విముక్తి కలిగిస్తాడనుకున్నా!
బ్రతికుండగానే నరక బాధలు
రుచి చూపించాడు
ఆకలేసి ఏడిస్తే
పాలిచ్చి లాలించాన నేను
కడపటికి
రెండు కన్నీటి బొట్లకు
నోచని తల్లిని.

# దృశ్యమాలిక

పచ్చని పైరులు
అరటి తోటలు
గడ్డిపూల మీదవాలిన
రంగు రంగుల సీతాకోకలు
చెరువు గట్టున
చెంగు చెంగున గంతులేసే
లేగ దూడలు
అట్లతద్దోయ్ ఆరట్లోయ్ అంటూ
చింత చెట్టుకి కట్టిన ఊయల లూగుతూ
కన్నెపిల్లల ఆటల పాటలు
జారుతున్న లాగూ పైకిలాక్కుంటూ
జేబులో పోసుకున్న జంతికలు తింటూ
బడికి పరుగెత్తే చిన్నారులు
చీకటి ముసిరే వేళ
ఆలమందల కాలిగిట్టల ధూళికి
మసకబారిన సూరీడు
కోపంతో ఎర్రబడి
పడమటికి కుంగుతున్నాడు
కిలకిల కబుర్లతో
గూటికి చేరుతున్న పక్షులు
పిండార బోసినట్టు
చల్లని వెండి వెన్నెల
ఆరుబయట నులక మంచం మీద
తాతయ్య మీసాలతో సయ్యాటలు
ఓహ్! ఎంత అందమైనదీ
పల్లె రామణీయకత
నాగరికతకు తెలియని
సొగసుల ప్రకృతి మాత
మదిని పులకింప చేసే
సోయగాల దృశ్యమాలిక.



# చిటపటలు

ముసుగు వేస్తే ఉక్కపోత
ముసుగు తీస్తే దోమ వాత
తీసీ వేసే లోపల
కోడి కూత.

ఒక్కరితో ఆపేసరికి
యమలోకంలో క్యూ పెరిగి
ఒకే కాన్పులో
నలుగురు జన్మిస్తున్నారు.

హైటెక్ బస్టాండ్లు
పగటి పూట పండ్ల దుకాణాలు
రాత్రి పూట బిచ్చగాళ్ళ ఆవాసాలు
ప్రయాణీకులు ఎప్పుడూ రోడ్డు మీదే!

ఇవాళ్టి వార్త
రేపు మరణిస్తుంది
వార్తలోని మనిషి
జీవచ్ఛవమే!

బ్యాంక్ కౌంటర్ ముందు
బిచ్చగాడు
అతడు జమ కోసం
నేను లోను కోసం.

టాంక్ బండ్
అందాలు తిలకిస్తున్నా
చుట్టూరా
ఆకలి చూపులు.

ప్రజల జ్ఞాపక శక్తి
తాత్కాలికం
నిన్నటి రౌడీని
నేడు నాయకుడిని చేస్తున్నారు.


నిన్ను సిగలో పూవుగా
మలచుకొన్న పల్లె
అందాలను ఆనందాలను
నీ విలయ తాండవంతో
కర్కశంగా కాల రాశావు
ప్రళయ కాల రుద్రునిలా
కరాళనృత్యం చేశావు
మనిషి జీవితం బుద్బుదమనీ
ఎప్పటికీ పైచేయి నీదేననీ
మరోమారు రుజువు చేశావు.

*(విశ్వసాహితి కవి సమ్మేళనం అక్టోబరు 2009 ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన వరదభీభత్సానికి స్పదించి)*



# ఎక్కడుంది న్యాయం

ముక్కలు చెక్కలుగా
చిన్న చిన్న రాజ్యాలుగా
అనేక భాషలతో
ఐకమత్యమంటే
తెలియక
ఒకరిపైన ఒకరు
కత్తులు దూసుకుంటున్న
భారతావనిని
నీ పాద యాత్రతో
భాషలు వేరైనా
మతాలు వేరైనా
మనమంతా
భారతీయులమని
తెలియ చెప్పి
ఒక్కతాటిమీదకు తెచ్చి
అహింసా మార్గంతో
తెల్ల దొరలను పారద్రోలి
స్వాతంత్ర్య ఫలాలను
జాతికి అందించిన
జాతిపితవు నీవు
ఓ మహత్మా!
నీవు కలలుకన్న భారతావని
ఈనాడు
కులమత
ప్రాంతీయ భాషా భేదాలతో
అట్టుడుకుతున్నది
కర్ణాటకలో
కన్నడేతరులు
ఉద్యోగం చేయరాదు



మహరాష్ట్రలో
మరాఠీలే స్థిరపడాలి
తమిళనాడులో
తమిళమే మాట్లాడాలి
ఉత్తర భారతానికి
దక్షిణాది వారంటే
చిన్నచూపు
ఒకే భాష మాట్లాడేవారి మధ్య
ప్రాంతీయ భేదాలు
కానీ
వీరందరూ
అమెరికాలో స్థిరపడవచ్చు
ఆస్ట్రేలియాలో
ఉద్యోగాలు చేయవచ్చు
లండన్‌లో
బిజినెస్ పెట్టవచ్చు
ఈ దేశాలు మనలను
చిన్నచూపు
చూస్తున్నాయని
భారతీయులకు
ఉక్రోషం
ఎక్కడుంది
న్యాయం?
బాపూ
మళ్ళీ జన్మించు
ముక్కలు చెక్కలు
కాకుండా
భారతావనిని
ఒక్కతాటిపై నడిపించు.

*(ఆదివారం ఆంధ్రప్రభ జనవరి 2010లో ప్రచురితం)*



# కరాళ నృత్యం

ఆనందంగా అందంగా
ప్రకృతి ఒడిలో
ఆడిపాడుతున్న పల్లె
ప్రళయ గర్జనకు
ఒక్కసారి ఉలిక్కిపడింది
వరద భీభత్సానికి
కకావికలైపోయింది.

తెల్లవారేసరికి
భయానక దృశ్యం
మోకాలిలోతు నీటితో
చేతి కందొచ్చిన పచ్చని పైరు
మూగ జీవాల శవాల గుట్టలు

పుస్తకాల సంచీ బదులు
జోలె పట్టిన చిన్నారి చేతులు
నేల రాలిన మానులు
గూడు కోల్పోయిన
విహంగాల
మృత్యుకోలాహలం
కూడు గూడూ గుడ్డా
కొట్టుకుపోయి
నోరెళ్ళబెట్టిన అన్నదాత
దిక్కుతోచని పల్లె
మూగ రోదన
ప్రకృతీ నీవెంత రక్కసివి?

# అతుకుడు దరహాసం

పండగొచ్చింది
ఈనాముల పండగొచ్చింది
ఇంటి ఇల్లాలికి
తంటా తెచ్చింది.

పనిమనిషికీ, పాలవాడికీ
చాకలివాడికీ, కాపలాదారుకీ
రోడ్లువూడ్చేవాడికి, చెత్త ఎత్తే వాడికీ
అందరికీ ఈనాములే!

పండగొచ్చింది
ఈనాముల పండగొచ్చింది
ఆఫీస్‌లో అమ్మగారికి
తిప్పలు తెచ్చింది.

తోటమాలికీ, పోస్ట్ మాన్‌కీ
అటెండరుకీ, డ్రైవరుకీ
రూమ్ స్వీపరుకీ, టాయిలెట్ క్లీనర్‌కీ
అందరికీ ఈనాములే.

చంటిదానికి సైకిల్
పుత్ర రత్నానికి మోపెడ్
శ్రీవారికి చేతి ఖర్చు పెంచే
ఇల్లాలిగా వుద్యోగినిగా,

చేసే ద్విపాత్రాభినయంలో
ఇవ్వటమే కానీ తీసుకోవటం చేతకాక
త్యాగశీలి, సహన మూర్తి బిరుదుల్ని భరిస్తున్న
నేటి మహిళకు ఏది ఈనాం?

పండుగనాడు రెట్టింపైన వంటింటి చాకిరీనా?
బడ్జట్ సర్దుబాటులో మిగిలిన సాదా చీరా?
అతిథులను ఆదరించే అతుకుడు దరహసమా?

*(చేతన కవి సమ్మేళనం 2005).*



# మేధావి

మస్తిష్కం
మహా
మేధావి
కునుకు పడితే
చాలు
గవాక్షం
తెరుచుకొని
లోకాలన్నీ
చుట్టపెట్టి
వస్తుంది
మెలకువ
వచ్చి
కనులు
తెరిచేసరికి
బుద్ధిమంతురాలిలా
నావశంలో
వున్నట్టు
నటిస్తుంది.

# రూపాయి

రూపాయి ఓ రూపాయి
రూపాయి ఓ రూపాయి
నీ నామం మధురం - నీ స్నేహం మధురం
నీ ఊహ మధురం - నీ ఉనికి మధురం
నీవు లేని జీవితం దుర్భరం.

నిన్ను చూడగానే -
భిక్షగాడి కళ్ళు మిలమిల
బిలియనీరు గుండె కలకల
కుర్రకారు మది కువకువ
పండు ముసలి మోము నవనవ.

బద్ధకస్తుడికి బారెడు దూరం నువ్వు
కష్టపడేవాడికి గమ్యం నువ్వు
తెలివిగలవాడికి సొంతం నువ్వు
నరనారాయణులకి వంతెన నువ్వు.

ఇవన్నీ నాణానికి ఒక వైపైతే - ఇంకోవైపు
తల్లి మమతను మరపించేది నువ్వే
తండ్రి జాగ్రత్తను పిసినారిగ చిత్రించేది నువ్వే
హితుడిని శత్రువును చేసేది నువ్వే
సన్నిహితుడిని పరాయిగ మార్చేది నువ్వే



మానవత్వం మరుగున పడేవేసేది
మమకారానికి సంకెళ్లు వేసేది
పది మందిని కన్నతల్లిని
పంచుకొని పోషించేలా చేసేది.
తల్లిదండ్రులను కాటికి పంపడానికి
వత్సందాలు వేయించేది నువ్వే నువ్వే.

నిన్ను సృష్టించిన బ్రహ్మను
నీకు బానిసను చేసుకున్నావు.
వంగి వంగి దండాలు పెట్టించుకుంటున్నావు.
సూర్యుని చుట్టూ తిరిగేది భూమైతే
నీ చుట్టూ తిరిగేది భూవాసులు
ఇంతెందుకు - ధనమూల మిదం జగత్

కానీ
సృష్టిలో నీకు మోకరిల్లనిది
నువ్వు విలువ కట్టలేనిది
ఒకటే
అదే... అమ్మతనం
అదే... అమ్మతనం
॥రూపాయి ఓ రూపాయి॥

*(ఆగష్టు-2006 కవితా చేతనలో ప్రచురితం సచివాలయ కవితా పోటీలలో ద్వితీయ బహుమతి పొందినది.)*

# చెట్టూ పిట్ట

చెట్టు భూదేవి పురిటిబిడ్డ
పిట్ట ఆకాశానికి ముద్దు బిడ్డ
చలనం లేని చెట్టుకి
చెరించే పిట్టను చూస్తేముచ్చట
అందుకే తన గుండెను తొలచి
గూడు కట్టింది దానికి
దాని కువకువ సుప్రభాతమే
తనకు శ్రావ్యమైన సంగీతంగా పరవశించి
పూలు పండ్లతో సత్కరిస్తుంది
వేటగాడి బారిన పడకుండా
జాగ్రతలు చెప్పిమరీ
బయటికి పంపుతుంది
సూరీడు కుంగుతుంటే
ఒళ్లంతా కళ్లుచేసుకుని
పిట్టకోసం ఆరాటంతో ఎదురుచూస్తుంది
వస్తూనే కిచకిచమని గోలగోలగా
అదిచెప్పే రంగుల ప్రపంచపు కబుర్లు
మురిపెంగా వింటూ
శబరిలా ప్రేమగా తన ఫలాలతో
దాని కడుపునింపి
మళ్లీ చీకటితో లేచివెళ్లాలి
పడుకో అంటూ
తనపత్ర వస్త్రములు కప్పి
నిదురపుచ్చుతుంది
నాకనిపిస్తుంది
మాతాశిశువుల సంబంధం
ఈ చెట్టూపిట్టల అనుబంధమని.



# రోలూ రోకలీ

రోలూ
రోకలీ
బొగ్గులు
కుంపటి
తిరగలి
బాయిలర్
కట్టెలు
పిడకలు
మ్యూజియంలో
భద్రపరచాలి
రేపటి
యువతకు
తమ
మూలాలను
తెలియచెప్పటానికి.

# పాడవే కోయిల

పాడవే కోయిలా! తొలి తెలుగు పాట పాడవే కోయిలా!
సర్వులకూ మోదంగా ఉగాది వచ్చేసిందని - పాడవే కోయిలా!

పాశ్చాత్య నాగరికతా జాలంలో పడి
జనవరి ఒకటి నాడే క్రొత్త సంవత్సరమని
సంబరాలు వేడుకలు శుభాకాంక్షల
సామూహిక కేరింతల మైమరపులో
ఉగాదిని మ్రొక్కుబడిగా జరుపుకునే
తెలుగువారి హృదయాలలో
నీ కుహు కుహూనాదాలతో
తెలియ చేయవే కోయిలా!
ఈ వసంతాగమనంలో మాతృభాషాభినాన్ని
చిగురింపజేయుటే అసలైన నూతన సంవత్సర వేడుకనీ
పాడవే కోయిలా - తొలి తెలుగు పాట పాడవే కోయిలా!

పల్లవ హరితాలకూ - పరిమళ పుష్పాలకూ నిలయమనీ
మామిడిపిందెల - వగరూ పులుపూ రుచులే జీవనానందమనీ
షడ్రుచుల ఉగాది పచ్చడి - మనుగడ తెలిపే మహాభాష్యమనీ
పాడవే కోయిలా - తొలి తెలుగు పాటపాడవే కోయిలా

రాశిఫలితాలు - రాష్ట్ర భవితలూ
ఆదాయ వ్యయాలు - కందాయఫలాలూ
రాజపూజ్యావమానాలు - తిథి వార నక్షత్ర కరణ యోగాలు
తెలిపే పంచాంగ పఠనం - తెలుగు ఉగాది ప్రత్యేకతనీ
పాడవే కోయిలా! తొలితెలుగు పాట పాడవే కోయిలా

మల్లెపూల గుబాళింపులు - మామిడి పండ్ల నిగారింపులు
మూడు ముళ్ల ముహూర్తాలు - ముంగిట మంగళ వాయిద్యాలు
అన్నిటికీ నాంది - ఈ ఉగాదేననీ
పాడవే కోయిలా - తొలి తెలుగు పాట పాడవే కోయిలా



వేసవి సెలవుల - వినూత్న ప్రయాణాలకీ
వేడి గాడ్పుల్నిసైతం లెక్కచేయని - చిన్నారుల ఉల్లాసానికీ
శీతల పానీయాలకీ - శీతగాలుల ఆరాటానికీ
ప్రేరణ ఈ ఉగాది ఉషస్సేననీ
పాడవే కోయిలా - తొలి తెలుగు పాట పాడవే కోయిలా!

విజ్ఞానం అంబరాన్ని చుంబిస్తున్నా
వాస్తుని మరచిపోలేదు
ఆధునికత
సంప్రదాయ శిరస్సును తుంచివేస్తున్నా
జ్యోతిషం మీద నమ్మకం పోలేదు
చంద్రుడిపై కాలు మోపినా
కార్తీక పౌర్ణమి పండుగ మానలేదు
అలాగే యుగయుగాల ఉగాదిని
అనుభూతులను ఆవిష్కరించుకుంటూ
ఉత్సాహంగా జరుపుకుందామని పాడవే కోయిలా
తొలి తెలుగు తెలుగుపాట పాడవే కోయిల.

# వికృతి శపథం

నా పేరు వికృతి
నా అక్క పేరు విరోధి
చేయదలసిందంతా చేసేసి
ఇక మిగిలిన దేమన్నావుంటే
పూర్తి చేయడానికి నన్ను పంపిందని
నేను రాగానే అందరూ
భయభ్రాంతులవుతున్నారు

తన ఆకృతిలోనే వికృతిని దాల్చిన
వినాయకుడు విఘ్నాధిపతిగా
మంగళ రూపుడిగా భాసిస్తున్నాడు
సర్వశుభాలకు నాందిదేవుడిగా
పూజలందుకుంటూ
సర్వులకూమోదం కలిగిస్తున్నాడు
మరి
వసంత శోభసంతరించుకుని
వికృతినామ ధారిగా నేను అడుగిడగానే
ఈ భీతావహమెందుకు?
నిజమే! ఒప్పుకుంటున్నా!
మా అక్క విరోధి
ప్రకృతికి విరుద్ధంగా
సాగించిన దురాగతాలకు
భూమాత గుండెపగిలి
విలయతాండవం చేసింది
జనజీవనం కకా వికలయింది



# కొత్త

బుడ బుడమని నడచు
కొత్తగా నడక నేర్చిన బుడత
కిల కిలమని నవ్వు
కొత్తగా పైట లేసిన కన్నెపడుచు
గుస గుసమని వూసులాడు
కొత్తగా పెళ్లయిన యువతి
రుస రుసలాడుచుండు
కొత్తగా అత్తగా మారిన వనిత
గున గున గొణుగుచుండు
అవ్వగా మారిన కొత్తలో ఆమె.

# అమ్మ

వెన్న కన్న మృదువైనది
తేనె కన్న తీయనిది
మంచు కన్న చల్లనిది
పాల కన్న స్వచ్ఛమైనది అమ్మ

గుక్కపెట్టి ఏడ్చు
చిన్ని కన్నకి
పాలిచ్చి లాలించి
పరవశించు అమ్మ

పక్కతడిపి
నిద్రపాడు చేసిననూ
అక్కున చేర్చుకుని
ముద్దు కుడుపు అమ్మ

ఆటలాడి అలసినంతనే
ప్రేమను రంగరించి
గోరుముద్దలు ముద్దుగా
తినిపించు అమ్మ

మెత్తని తన కొంగుతో
సుతిమెత్తగ మూతితుడుచి
కథలు చెబుతూ జోకొట్టి
నిద్రపుచ్చు అమ్మ

కోట్లు సంపాదించిన
తృప్తి కన్న
అమ్మ ఒడిసేదతీరిన
హాయి మిన్న.



# హైటెక్ ఇళ్లు

అమెరికాలో
డాలర్ల
సంపాదనతో
ఇండియాలో
హైటెక్ ఇళ్లు
వాటిని అద్దెకిచ్చి
డబ్బును బ్యాంక్‌లో
జమచేయడం
వయసు మళ్లిన
తల్లిదండ్రుల పని
తిరిగి వస్తారో రారో
తెలియని
పిల్లలకోసం
చకోర పక్షుల్లా
ఎదురు చూపులతో
కాలక్షేపం.

# చిన్ని ప్రపంచం

నా ఎదలో చేరి
గుసగుస పెడతావు
నీ భావనతోనే
నను కట్టడి చేస్తావు.

తొలిచినుకు కోసం
తల్లడిల్లు మట్టిలా
నీ వునికి కోసం
తచ్చాడుతున్నవి నా కనులు

నిను మదిలో కాంచక ముందు
ప్రేమంటే తెలియదు నాకు
నీ వూసులిపుడు తెలియకపోతే
గుండె ఎడారిలా మారేను.

నీ సమ్మోహన రూపం పొగడాలని
గుండె గొంతులో కొస్తుంది
సంభ్రమ వీక్షణమేకాని
మాటరాని మౌనినవుతాను.

నా చిన్ని ప్రపంచం
నీ చుట్టే తిరుగుతోంది
వంటరినైనా కానీ
తోడుగ నీవున్నావనిపిస్తుంది.

నువు నా సొంతం కావాలని
గుండెను గుడిగా
మలిచాను
దేవుడివై కొలువుంటావని.



అంతేకాదు
విభజించి పాలించాలనే
దురాశతో
అమాయక ప్రాణాలు బలిగొంది
నా అక్క చేసిన ఈ గాయాలకు
మైపూత కనిపెట్టి
ప్రజలు సుఖశాంతులతో
పాడిపంటలతో వర్ధిల్లడానికి
కృషి చేస్తానని విభిన్న మనస్తత్వాలకు
వికృతిగా అందరినీ
ఒక్కత్రాటిపై నడిపిస్తానని
మాటయిస్తున్నాను
అలా చేయలేనినాడు
వచ్చే ఉగాదికల్లా నా పేరు
వికృతి కాకుండా మార్చుకుంటానని
శపథం చేస్తున్నాను.

(ఎలాగో వచ్చే సంవత్సరం
పేరు మారుతుంది కదా
అందుకనే అంత భరోసా)
ఇస్తోంది ఈ విరోధి)

# మన రాష్ట్రం

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలంలో
వల్లభాయి పటేలు సారధ్యంతో
అవతరించింది
తెలుగుమాట్లాడే వారికోసం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
53 సంవత్సరాలుగా
అన్నదమ్ముల్లా కలిసున్న
తెలుగు నేల
ఈనాడు
తెలంగాణ, ఆంధ్ర
రాయలసీమ అంటూ
ముక్కలు చెక్కలు కావడానికి
ఆరాటపడుతోంది
దక్షిణ భారతంలో
అతి పెద్ద రాష్ట్రంగా
యావత్ భారతంలో
అత్యధికులు మాట్లాడే
రెండవ భాషగా పేరు గాంచిన
తెలుగు భాషను
తెలుగు ఐకమత్యాన్ని
కాలరాయడానికి
కుటిల రాజకీయాలకు
సమిధగా మారింది.



# గువ్వల చెన్నా!

*పల్లెనుండి పట్నానికి పయనం*
*మాతృభాషా వియోగం*
*ఆంగ్లభాషతో సంయోగం*
*అపుడే మరిచెను తెలుగుదనం - ఓ గువ్వల చెన్నా*

*తెల్లవాడి రాజ్యం*
*తెల్లారి ఏళ్ళు గడిచినా*
*తెలుగుభాషకు*
*పట్టలేదు రాజభోగం - ఓ గువ్వల చెన్నా*

*మాతృభాషయందు*
*మాట్లాడిన చిన్నచూపు*
*ఆంగ్లమున సంభాషించిన*
*మిక్కిలి వినయము చూపు - ఓ గువ్వల చెన్నా*

*(ఆంధ్రప్రదేశ్ అధికార భాషా మాస పత్రికలో ప్రచురితం, మార్చి 2008)*

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో
కవిసమ్మేళన సంరంభాలకు నాన్న వెంట వెళ్లి
అర్థం అయీకానీ సాహితీ ఆశ్వాదన

పరీక్షలవగానే ఊరినుండి
వచ్చేవారు మేనత్త పిల్లలు
వేసవి గాడ్పులను మా అల్లరితో
మరింత వుధ్రుతం చేస్తూ
ఆడుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ
గోలగోల చేసేవాళ్లం

పెద్ద వసారాలాంటి వంటింట్లో
ఒకళ్లు కంచాలు
ఒకళ్లు మంచినీళ్ళు పెట్టి
నాన్నవచ్చి కూర్చున్న తరువాత
నిశ్శబ్దంగా చాలా డిసిప్లిన్‌డ్‌గా
భోజనం ముగించేవాళ్ళం
ఏదైనా భక్తి సినిమావస్తే
బాబాయిని తోడిచ్చి పంపించేవారు

ఇంటి మొత్తానికీ వసారాలో ఒకే ఫ్యాను
అక్కడే లైనుగా పక్కలేసుకుని
సినిమా కబుర్లు చెప్పుకుంటూ
నిద్రపోయేవాళ్ళం
ఆ ఆనందం
ఈనాడు ఎవరి గదుల్లో వారు
ఏ.సి. వేసుకుని పడుకున్నా దొరుకుతుందా!
ఆనాడు ఇల్లు ఇరుకైనా మనసులు విశాలం
రేపటి గురించి ఆలోచించని
ఆ బాల్యం తీపి గురుతులమయం.
నా వ్యక్తిత్వ వికాసానికి
అయింది సోపానం.



# నేస్తం

నువ్వూనేను
ఒకగూటి పక్షులంకాము
రక్తంపంచుకుని పుట్టిన వాళ్ళమూ కాము
అంతకంటే అతీతమైన బంధం మనది
షార్టుహాండు క్లాసులో కలిసిన
మనస్నేహం బంధం
రోజు రోజుకూ పెనవేసుకుని
విడదీయరాని బంధమయింది
నీ స్నేహసౌరభం
నా సంబంధీకులందరి హృదయాలలో
గుబాళించింది
అందరికీ ఆత్మీయురాలివే!

ఉద్యోగంలో చేరేమొదటి రోజు
నువ్వు నా వెన్నంటివున్నావు
ఈనాడు మనకి పెళ్లీడుకొచ్చిన పిల్లలున్నా
మన చిన్ననాటి ముచ్చట్లు
అలకలు, కోపతాపాలు
నీ పెళ్లి చూపుల తతంగాలు
అన్నీనిన్న మొన్న జరిగినట్లు
అనుభూతి.

కష్టాలను కూడా నవ్వుతూ
నవ్విస్తూ ఓడిస్తున్నావు
నాకు తెలుసు నీ మనసు
నా దగ్గర మాత్రమే రోదిస్తుందని

నీ బాధలన్నీ పక్కనపెట్టి
బాధిత హృదయాల్ని
ఓదార్చే ఔదార్యంనీది
ఆజాత శత్రువులుంటారని చదవటమేకానీ
నిన్ను చూస్తే అది అక్షర సత్యమనిపిస్తుంది
ఆప్యాయత అనురాగాన్ని కలబోసిన
ఆత్మీయత నీ సొంతం
మనిద్దరం పంచుకున్న అనుభూతులు
ఒంటరి తనంలో చల్లని పరామర్శలు

సంసారచక్రంలో బందీలమయి
కలుసుకునేది ఎప్పుడో ఒకసారైనా
మమేకయిన మన మనసుల
స్నేహపరిమళం నిత్యనూతనం.

(స్నేహానికి నిర్వచనమైన దుర్గకు ప్రేమతో)



# నా బాల్యం

నా బాల్యం
నాకెంతో ఆత్మీయం
ఆనాటి ఆటపాటల ఊసులే
నేటి నా ఉత్సాహానికి ఊపిరులు
బండెడు స్కూలు పుస్తకాలు లేవు
ఒళ్ళు హూనమయే హోమ్‌వర్కు లేదు
బడివదలగానే
చెంగున ఇంటికి పరుగు
వసారాలో నానమ్మ
నాకోసం ఎదురు చూపులు
బాబాయి రాసిన వుత్తరం
చదివించుకోవడానికి
మళ్లీ మళ్లీ చదివించుకుని
పప్పుండకి డబ్బులిచ్చేది
అమ్మ చెప్పిన బజారు పనులు చేయడం
సాయంకాలం 'ఐస్ బాయ్' ఆటలాడటం
చీకటిపడితే నానమ్మ ఆడనిచ్చేదికాదు
భూదేవి విశ్రమించే వేళ అని

శ్రీరామనవమి ఉత్సవాలకి
ఆంజనేయుడి కోవెలలో
హరికథలకూ, బుర్రకథలకూ
మైమరచిన ఆనందం
గుడిమెట్ల మీద సరదాకబుర్లు

శ్రీత్యాగరాయ గానసభలో
సంగీత నృత్య కార్యక్రమాలను
తిలకించి పులకింత